

చిలకలూరిపేట
By RAMU VIDADALA

మూల్యం : ఉచితంగా మాత్రమే చదవచ్చు

రచన

విడదల రాము

కాలం

జనవరి 2026

Version 2.0

(1)
చిలకలూరిపేట పుట్టుక ముందు

చరిత్ర తెలుసుకోలేని వాడు, చరిత్రను తిరిగి నిర్మించలేడు - డా.అంబేద్కర్

చిలకలూరిపేటకు పేరు పుట్టుక ముందు ఆ పరిసర ప్రాంతాలు మొత్తం పురుషోత్తమ పట్నం గ్రామంలో భాగంగా ఉండేవి. పురుషోత్తమ పట్నం ప్రధాన పట్టణం, ఆ చుట్టు ప్రక్క గ్రామాల పరిపాలన అంతా పురుషోత్తమ పట్నం గ్రామం నుంచే జరిగేవి.

పురుషుల మీదుగా పురుషపురం (పెషావర్) తరువాత పురుషోత్తమ పట్నం గ్రామ నామంగా ఏర్పడింది అనేది ఒక కథనం.

పురుషోత్తమపట్నం అంటే పడమర దిక్కున ఉన్న పోతవరం, పోలిరెడ్డి పాలెం, కొండ్రుపాడు హద్దు నుంచి మొదలయ్యి తూర్పు దిక్కున ఉన్న కొమరివల్లిపాడు, సూదావారిపాలెం హద్దుల వరకు పురుషోత్తమ పట్నంగా వుండేది. తోట శీనయ్య నాయుడు పురుషోత్తమ పట్నం గ్రామ అధ్యక్షుడిగా సుమారు యాభై సంవత్సరాలు పరిపాలించారు.

పురుషోత్తమ పట్నంకు దక్షిణాన ఓంకార నది ప్రవహిస్తుంటది. ఇప్పుడు వాడుకలో ఓగేరు వాగు అని పిలుస్తారు. ఓగేరు వాగుకు పరివాహక ప్రాంతంలో పాటి దిబ్బలు ఉంటాయి. ఈ పాటి దిబ్బలు పండ్ల తోటల పెంపకానికి బాగా అనువుగా ఉండే సారవంతమైన భూమి. ఈ పాటి దిబ్బల భూమిలో జామ కాయలు, ఉసిరి కాయలు, సీతా ఫలాలు, సపోటా కాయల పండ్లు బాగా పండేవి. పురుషోత్తమ పట్నం ప్రాంత రైతులు ఎక్కువ భాగం ఓగేరు వాగు నీటితో పండ్ల తోటలు పండించు కొంటూ జీవించే వారు.

ఇప్పుడు ఉన్న సుబ్బయ్య తోట కూడా అందులో భాగమే. సుబ్బయ్య తోట అంతా జామ తోటలతో ఉండేవి. పురుషోత్తమ పట్నం గ్రామంలో పండించిన పండ్లు మంచి రుచికరంగా మరియు తియ్యగా ఉంటాయి. అది ఈ నేల ప్రత్యేకత. ఉసిరికాయలు ప్రతి సంవత్సరం లారీల కొద్ది హైదరాబాద్ లోని చార్మినార్ ప్రాంతానికి ఎగుమతి అయ్యేవి.

పురుషోత్తమ పట్నం గ్రామంలో తాటి, మరియు ఈత చెట్టులు కూడా అత్యధికంగా ఉండేవి. పాటి దిబ్బల నేల మహిమతో ఈ ప్రాంతంలో తాటి మరియు ఈత చెట్ల నుంచి వచ్చే కల్లు కూడా తియ్యగా వుండేవి. హైదరాబాద్ నుంచి కొన్ని వ్యాపార సంస్థలు పురుషోత్తమ పట్నం ప్రాంతంలో వ్యాపార స్థావరాలు ఏర్పరుచుకొని తాటి మరియు ఈత కల్లును సేకరించి హైదరాబాద్ కు ఎగుమతి చేసేవారు. ఈ ప్రాంతం నుంచి సేకరించిన తాటి మరియు ఈత కల్లుకు హైదరాబాద్ లో విపరీతమైన డిమాండ్ వుండేది.

(2)
రామచిలుకల చిలకలూరి పేట

బ్రిటీష్ పాలనలో భారత దేశంలోనే అతి పెద్ద జాతీయ రహదారిని నిర్మించారు. దానిని, మద్రాసు ట్రంక్ రోడ్డు, GT రోడ్ అంటే గ్రాండ్ ట్రంక్ రోడ్డు అని మొదట్లో పిలిచేవారు, తరువాత NH-5, ఇప్పుడు NH-16 అని పిలుస్తారు. ఈ జాతీయ రహదారి పురుషోత్తమ పట్నం గ్రామం మధ్యలో నుంచి నిర్మించడం

జరిగింది. కాలక్రమేణా పురుషోత్తమ పట్నం రెండు భాగాలుగా విభజించ బడింది. ఈ రెండు భాగాల మధ్య ఉన్న రోడ్డును **'పురుషోత్తమ పట్నం అడ్డ రోడ్డుగా'** వాడుకలో పిలవడం జరగడం జరుగుతుంది.

పురుషోత్తమ పట్నం గ్రామంలో పండ్ల తోటలు అధికంగా ఉండడంతో, సాధారణంగా అ ప్రాంతలో రామ చిలుకలు ఎక్కువగా వుండేవి. ఈ ప్రాంతలో పండిన పండ్లు తియ్య దనంతో రుచిగా ఉండడంతో రామచిలుకలు గుంపులు గుంపులుగా సంచరిస్తుండేవి.

జాతీయ రహదారిలో ఎక్కడా లేని విధంగా రామ చిలుకలు వుండడంతో, చిలుకలతోటలు లేదా చిలకలూరిపాడు అని పలుకుతుండేవారు.

(3)
అసలు 'పేట' అంటే ఏమిటి

కొన్ని గ్రామాల మధ్య, వారంలో నిర్ణీతమైన రోజున వ్యవసాయోత్పత్తులు, ఇతర సామగ్రి అమ్మకం చేసే చోట్లను పూర్వకాలంలో పేటలుగా వ్యవహరింపబడ్డాయి.

పురుషోత్తమ పట్నం అడ్డరోడ్డు క్రింద నుంచి కొమరివల్లిపాడు వరకు వ్యాపార కూడలి కావడంతో పేట అని పిలిచేవారు. పురుషోత్తమ పట్నం, కొమరివల్లిపాడు, సూదావారిపాలెం ఈ మూడు ప్రాంతాలను కలపి చిలకలూరిపాడు అని పిలిచేవారు. కాస్తా చిలకలూరిపేటగా కాలక్రమేణా మారిపోయింది. అది పురుషోత్తమ పట్నం శివారు చిలకలూరిపేట గా ప్రభుత్వ రికార్డులలో నమోదు అయ్యింది.

పురుషోత్తమ పట్నం కేంద్రంగా తోట శేషాద్రి నాయుడు గారు రెవిన్యూ మున్సాబ్ గా మరియు వారి సోదరుడు తోట శీనయ్య నాయుడు గారు గ్రామ అధ్యక్షుడిగా పరిపాలన సాగించేవారు.

చిలకలూరిపేటకు పంచాయితీ ఏర్పడక ముందు 'పురుషోత్తమ పట్నం' పంచాయితీ పేరుతో 1888 వ సంవత్సరం మొదలు 1927 వ సంవత్సరం వరకు రెండూ కలసి ఉన్నవి. 1927 వ సంవత్సరంలో కారణాంతరము వలన రెండూ వేరై చిలకలూరిపేట పంచాయితీ ప్రత్యేకంగా ఏర్పడింది.

(4)
ఆధ్యాత్మికం

కోటప్పకొండ : మహాశివరాత్రికి కోటప్పకొండ తిరునాళ్ల సమయంలో ప్రభలు కట్టడం చిలకలూరిపేట నియోజకవర్గంలో ఒక ప్రత్యేకత. త్రికోటేశ్వర స్వామి వెలసిన కోటప్పకొండ ఇక్కడికి 16.కి మీ దూరంలో ఉంది.

పురుషోత్తమ పట్నం గ్రామం నుంచి అత్యధికంగా తొమ్మిది విద్యుత్ ప్రభలు నిర్మిస్తారు. మిగతా కొన్ని గ్రామాల నుంచి గ్రామానికి ఒక విద్యుత్ ప్రభ నిర్మించి మహాశివరాత్రి పర్వదినం నాడు త్రికోటేశ్వరస్వామి సన్నిధికి తీసుకెళతారు.

(5)
నియోజకవర్గం ఆవిర్భావం

1. 1952 వ సంవత్సరంలో చిలకలూరిపేట నియోజకవర్గం ఏర్పడింది. అప్పుడు ఈ నియోజకవర్గంలో మార్టూరు ఫిర్కా అంతర్భాగంగా ఉంది.
2. 1955 ఎన్నికల సమయానికి చిలకలూరిపేట పట్టణం, రూరల్ మండలాలు మార్టూరు నియోజకవర్గంలో కలసి పోయాయి.
3. 1962 ఎన్నికలలో మార్టూరు నియోజకవర్గం పేరు మీదనే ఈ నియోజకవర్గం ఉంది.
4. 1952 నుంచి 1967 వరకు నాదెళ్ల మండలం ఫిరంగిపురం నియోజకవర్గంలో, ఎడ్లపాడు మండలంలోని కొన్ని గ్రామాలు పెదకాకాని నియోజకవర్గంలో అంతర్భాగాలుగా ఉన్నాయి.
5. 1967 ఎన్నికల సమయంలో తిరిగి చిలకలూరిపేట నియోజకవర్గంగా ఏర్పడింది.
6. 1978 లో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు చిలకలూరిపేట పట్టణంతో పాటు చిలకలూరిపేట, నాదెండ్ల, ఎడ్లపాడు మండలాలు కలపి చిలకలూరిపేట నియోజకవర్గంగా రూపాంతరం చెందింది.

(6)
చిలకలూరిపేట స్వరూపం

చిలకలూరిపేట నియోజకవర్గం మొత్తం నాలుగు భాగాలుగా విభజించవచ్చు.

- చిలకలూరి పేట పట్టణం (మున్సిపాల్టీ లేదా పురపాలక సంఘం)
- చిలకలూరి పేట మండలం
- నాదెండ్ల మండలం
- ఎడ్లపాడు మండలం

(7)
చిలకలూరిపేట పురపాలక సంఘం

పురుషోత్తమ పట్నం కు గ్రామానికి చెందిన ఆ నాటి శాసన మండలి సభ్యుడు మరియు ఆ నాటి ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ తోట పాంచజన్యం గారు మరియు ఆయన సోదరుడు చిలకలూరిపేట మొట్టమొదటి మార్కెట్ యార్డు చైర్మన్ మన్నుబు అయిన తోట భరతుడు గారి కృషితో 1961వ సంవత్సరం ఏప్రిల్ 1 న చిలకలూరిపేట మేజర్ పంచాయితీ మరియు పురుషోత్తమ పట్నం పంచాయితీ కలిపి గ్రామ ప్రంచయితీ స్థాయి నుంచి చిలకలూరిపేట తృతీయ శ్రేణి పురపాలక సంఘంగా ఏర్పడినది.

మరలా సుమారు 60 సంవత్సరాల తరువాత తోట పాంచజన్యం గారి మనుమరాలు అయిన విడదల రజిని గారు చిలకలూరిపేట నుంచి శాసనసభ్యురాలిగా ఎన్నికయ్యి గణపవరం, పసుమర్రు, మానుకొండవారిపాలెం గ్రామాలను చిలకలూరిపేట మునిసిపాల్టీలో విలీనం చేశారు.

(8)
రవాణా సౌకర్యం

ఇప్పుడు ఉన్న మండల రెవిన్యూ కార్యాలయం నుంచి గడియార స్తంభం పోవు రోడ్డులో ఆర్టీసీ పాత బస్టాండ్ మరియు టాక్సీల స్టాండు గతంలో ఉండేది. నూతనంగా నిర్మించిన బస్టాండ్ పాత మార్కెట్ యార్డు ఎదురుగుగా కట్టడం జరిగింది.

(9)
పురపాలక సంఘం త్రాగునీరు

చిలకలూరిపేట పట్టణంనకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న పోతవరం గ్రామ పరిధిలో, పురుషోత్తమ పట్టణం గ్రామ దేవస్థానం అయిన శ్రీ వేణు గోపీనాథ స్వామి దేవస్థానం భూమి వుంది. ఆనాటి చిలకలూరిపేట మున్సుభు అయిన తోట భరతుడు గారు, పురుషోత్తమ పట్నం ప్రజలను ఒప్పించి కొంత భూమిని చిలకలూరిపేట మంచినీటి రిజర్వాయర్ చెరువు కోసం కేటాయింప చేసారు. ఈ భూమి నాగార్జున సాగర్ కుడి కాలువ ప్రక్కనే ఉండడంతో, దేవస్థానం భూమి అనువైనదిగా ఆనాడు నిర్ణయించారు. 1977 వ సంవత్సరంలో మంచినీటి రిజర్వాయర్ నిర్మాణం ప్రభుత్వం పూర్తి చేసింది.

(10)
మొదటి తరం అభివృద్ధి

తోట శేషాద్రి నాయుడు గారు మొట్టమొదటి చిలకలూరిపేట గ్రామ మున్సుభు గా ప్రభుత్వ విధులు నిర్వర్తించేవారు. తోట శేషాద్రి నాయుడు గారి సోదరుడు తోట శీనయ్య నాయుడు గారు చిలకలూరిపేటగా ఏర్పాటు కాకముందు పురుషోత్తమ పట్నం గ్రామానికి అధ్యక్షుడిగా ఉండేవారు,

ఆ తరువాత పురుషోత్తమ పట్నం నుంచి చిలకలూరిపేటగా మారి, ఆ తరువాత మున్సిపాల్టీ గా మారే ముందు వరకు తోట శీనయ్య నాయుడు గారు చిలకలూరిపేట గ్రామ సర్పంచిగా వ్యవహరిచారు.

మొదటి తరంలో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి వెళ్లి చిలకలూరిపేటకు అభివృద్ధికి పునాదులు వేసినది తోట వారి కుటుంబం.

తోట శేషద్రినాయుడు గారి కుటుంబం వివరాలు:

1. **శ్రీ తోట రామయ్య గారు** - వీరు చిలకలూరిపేటలో భూ స్వామి.
2. **శ్రీ జస్టిస్ తోట లక్ష్మయ్య నాయుడు గారు** BA, ML - ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి
3. **శ్రీ తోట భరతుడు** - గ్రామ మునసబు, కౌన్సిలర్, నర్సరావుపేట వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ గా మూడు పర్యాయాలు విధులు నిర్వత్రించేవారు. నాగార్జున సాగర్ నుంచి చీరాల వరకు నర్సరావుపేట వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలో ఉండేది.
4. **శ్రీ తోట శత్రుఘ్నుడు** B.A - పోలీసు అధికారి

5. **శ్రీ తోట పాంచజన్యం**, BA, BL, MLC - చిలకలూరిపేట నుంచి హైదరాబాద్ లో నివాసం ఏర్పరుచుకొని హైదరాబాద్ గ్రాడ్యుయేట్ నియోజకవర్గం నుంచి ఆనాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పి.వి. నరసింహారావు గారి కుమారుడైన పి.వి. రంగారావు గారి మీద పోటీ చేసి గెలిచి చరిత్ర సృష్టించారు.
6. **శ్రీ డాll తోట శ్రీపతిరావు** M.B.B.S - ఆయుర్వేద వైద్యవృత్తి
7. **శ్రీ Prof. తోట వైకుంఠపతి** M.Sc, Phd, USA

తోట శేషాద్రి గారి కుటుంబం ఆరోజుల్లో ఎంతో మందికి విద్యలో స్ఫూర్తిగా నిలిచారు. వీరి కుటుంబం అన్ని రంగాలలో ఉండడం వలన చిలకలూరిపేట ప్రాంత ప్రజలకు తోడుగా అన్ని విషయాలలో సహకరించేవారు.

ఆంధ్ర ప్రదేశ్ లో మొట్ట మొదటి సారిగా రాష్ట్ర స్థాయిలో పురుషోత్తమ పట్నంలో బేసిక్ ట్రైనింగ్ స్కూల్ ను స్థాపించారు. తోట రామ కోటేశ్వరరావు గారి ఆధ్వర్యంలో మరియు పురుషోత్తమ పట్నం గ్రామ వాసి శాసన మండలి సభ్యులు తోట పాంచజన్యం గారు సహకారంతో స్థాపించారు. ఈ బేసిక్ ట్రైనింగ్ స్కూల్ అనేది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న అన్ని ప్రభుత్వ విద్యాలయాలకు ఉపాధ్యాయులను తయారు చేసే ఒకే ఒక్క ప్రత్యేకమైన సంస్థ.

చుండి రంగనాయకులు గారి ఆధ్వర్యంలో మారో విద్యా సంస్థను గణపవరం గ్రామంలో ఆ నాటి ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ఉప సభాపతి తోట పాంచజన్యం గారి సహకారంతో స్థాపించడం జరిగింది. చిలకలూరిపేటలో విద్యా కమిటీ నిర్మాణానికి ప్రోత్సహించి, RVSCVS స్కూల్ మరియు DRNSVS కాలేజీలు ఏర్పాటు చేయడానికి అనుమతులు మంజూరు చేయించారు.

కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖలో నవోదయ విద్యాలయాలు పనిచేస్తాయి. ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేసింది. చిలకలూరిపేట సమీపంలో మద్దిరాల గ్రామంలో నవోదయ విద్యాలయాన్ని స్థాపించారు. తోట భరతుడు గారు సాదినేని చౌదరయ్య గారిని ఒప్పించి నవోదయకు భూమిని సమీకరించడం జరిగింది. వీరిద్దరి సమిష్టి కృషి వలన నవోదయ చిలకలూరిపేటకు ఏర్పాటు చేయడం జరిగింది.

చిలకలూరిపేట పారిశ్రామిక వేత్తలు మరియు ఆనాటి రాజకీయ నాయకులు అయిన తోట భరతుడు గారి అన్నా తమ్ములకు రాష్ట్ర స్థాయిలో పలుకుబడి ఉండడంతో, అందరూ సమిష్టిగా కృషి చేసి చిలకలూరిపేటకు మంచి విద్యా సంస్థలు తీసుకవచ్చి అభివృద్ధి చేశారు.

(11)
వలసలు

ఆర్థికంగా సామాజికంగా చిలకలూరిపేట ప్రాంతం ప్రశాంతంగా, అన్ని కుల మతాలు కలసి జీవనం సాగించేవారు. అందరూ వరుస పెట్టుకుని జీవనం సాగిస్తుంటారు. చిలకలూరిపేటలో విద్యా సౌకర్యాలు అధికంగా ఉండడంతో చుట్టు ప్రక్కన ఉన్న గ్రామాలతో పాటు ప్రకాశం జిల్లా నుంచి అత్యధికంగా చిలకలూరిపేట పట్టణంకు వచ్చి స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు.

పోతవరం గ్రామ ప్రజలు చిలకలూరిపేట పట్టణంలో శుభాని నగర్ ఏర్పాటు చేసుకున్నారు. నర్సరావుపేట రోడ్డు పొడవునా వున్న కావూరు, కమ్మ వారి పాలెం, తదితర గ్రామ ప్రజలు పండరీపురం చుట్టు ప్రక్కన ఉన్న గ్రామాలలో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు.

(12)
వ్యవసాయం

చిలకలూరిపేట నియోకజవర్గంలో అధికశాతం గ్రామాలలో నాగార్జున సాగర్ లోని కుడి కాలువలోని అంతర్భాగమైన పెదనందిపాడు బ్రాంచి కాలువ పారుతుంది.

భారతదేశంలో పొగాకు, మిరప, పత్తి మరియు వేరుశెనగ తదితర వాణిజ్య పంటలకు ప్రసిద్ధి చెందినది చిలకలూరిపేట.

(13)
వ్యాపారం

1. చిలకలూరిపేట కేంద్రంగా సుమారు 85 పత్తి స్పిన్నింగ్ మిల్లుల పరిశ్రమలు భారీగా స్థాపించబడ్డాయి.
2. దీపావళి మందుల హోల్ సేల్ వ్యాపారము ఉమ్మడి తెలుగు రాష్టాలలో చిలకలూరిపేట నుంచే క్రయ విక్రయాలు జరుగుతాయి.

(14)
సాహిత్యం

1. చిలకలూరిపేటలో పుట్టిన నాదస్వర విద్య ఖండ ఖండాంతరాలలో సుశ్రావ్యంగా ప్రతిధ్వనించింది. చిలకలూరిపేటలో పుట్టిన ఈ కళ, చివరకు చిలకలూరిపేట బాణీగా ఇప్పటికీ విరజిల్లుతుంది.
2. శ్రీ షేక్ చిన పీరు సాహెబ్ గారు ప్రసిద్ధ నాదస్వర విద్వాంసులు.

(16)
శాంతి భద్రతలు

స్వతహాగా చిలకలూరిపేట ప్రజలు శాంతిని కోరుకుంటారు, వివాదాల జోలికి వెళ్లరు. చిలకలూరిపేటలో ఒక భూమి కబ్జా జరిగినా, ఒక వివాదం జరిగినా అది చిలకలూరిపేటలో పుట్టిన వారు చెయ్యరు అనేది స్థానికంగా నానుడి. పొట్ట కూటి కోసం చిలకలూరిపేట కు వచ్చి, ఏదోక రాజకీయ పార్టీ పంచన చేరి, రాజకీయాలు మొదలుపెట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారు ఎక్కువ.

(17)
చారిత్రాత్మక సంఘటనలు

1. **బస్సు దహనం :** 1993 వ సంత్సరంలో చిలకలూరిపేట డిపోకు చెందిన APSRTC బస్సు హైదరాబాద్ నుంచి చిలకలూరిపేటకు వస్తున్న సమయంలో వేకువ జామున దుండుగలు తగలబెట్టిన సంఘటనలో స్థానికులు 23 మంది చనిపోవడం చిలకలూరిపేట చరిత్రలో ఒక రక్తపు మరక.

2. **నక్సలైట్లు :** చిలకలూరిపేట నడిబొడ్డున ఉన్న పోలీసు స్టేషన్ మీద నక్సలైట్లు దాడి చేసిన సంఘటన మరో రక్తపు మరక.

3. **బహుజనుల బిడ్డ :** చిలకలూరిపేట నియోజకవర్గం ఏర్పడిన తరువాత ఎప్పుడూ ఒకే సామాజిక వర్గానికి చెందిన పెట్టుబడి దారులు మాత్రమే శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత 2019లో మొట్టమొదటి సారి బహుజనుల బిడ్డ అయిన విడదల రజిని గారు శాసనసభ్యులుగా ఎన్నుకోవడం చిలకలూరిపేట చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన అరుదైన సంఘటన.

4. **బైపాస్ :** 30 ఏళ్లుగా మరుగున ఉన్న గుంటూరు నుంచి చెన్నై వైపు పోయే చిలకలూరిపేట బైపాస్ రహదారిని, రాష్ట్ర ప్రభుత్వం వాటగా రూ.57 కోట్ల రూపాయలు ఆనాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారి చేత విడుదల చేయించారు విడదల రజిని గారు. 2019 వ సంవత్సరంలో రైతులకు నష్ట పరిహారం అందించి పనులు ప్రారంభించి, బైపాస్ ను పూర్తి చేసి కొన్ని వందల మంది ప్రాణాలను ప్రమాదాల నుంచి కాపాడిన విడదల రజిని గారి పరిపాలన చారిత్రాత్మకం.

5. **చీరాల బైపాస్ :** కేంద్ర ప్రభుత్వ సహకారంతో చిలకలూరిపేటకు రెండవ బైపాస్ రోడ్డును చీరాల పోవుటకు నిధులు సమకూర్చి, రైతుల సహకారంతో రోడ్డుకు భూమిని సమీకరించి పనులు ప్రారంభించిన శాసన సభ్యులు విడదల రజిని గారి కృషి మరువరానిది.

6. **వైద్యశాలలు :** ఒకే ఒక్క ఐదు సంవత్సరాలలో చిలకలూరిపేట నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి పక్కా భవనాలతో కూడిన వైద్యశాలలుతో పాటు, చిలకలూరిపేట పట్టణంలో 500 పడకల అత్యాధునిక ఆసుపత్రిని ఆరోగ్యశాఖా మంత్రిగా విడదల రజిని గారు ఉన్న సమయంలో సమకూర్చి పేద ప్రజలకు అండగా నిలిచారు.

7. **ఇలాంగోవన్ :** ఈ సంస్థ 1990 లో సుమారు 50 లక్షల రూపాయాలు చిలకలూరిపేట పేద ప్రజలను మోసం చేసి పారిపోయాడు. ఈ సంఘటనలో ఆనాటి ప్రముఖ రాజకీయ ప్రజా ప్రతినిధికి భారీగా ముట్టడంతో, ఆయన అండదండలతో ఇలాంగోవన్ ను చిలకలూరిపేట నుంచి తప్పించుకపోవడానికి సహకరించి కేసు లేకుండా చేసేసారు.

8. **రైతుల మీద పోలీసు కాల్పులు :** కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ఎరువుల రేట్లు బడ్జెట్ లో పెంచడంతో పాటు, రైతులకు సరిపడా ఎరువుల సరఫరా చేయలేకపోయింది. అదే సమయంలో రైతులకు మరియు పోలీసులకు మధ్య జరిగిన అనుకోని సంఘటనతో పోలీసులు రైతుల మీద కాల్పులు

జరిపారు.

9. **బెజవాడ హత్యలు :** విజయవాడకు చెందిన దేవినేని మురళిని చిలకలూరిపేట పరిధిలోని ఎడ్లపాడు జాతీయ రహదారి సమీపంలో హత్య చేయబడ్డాడు. ఈ హత్య కేసు చిలకలూరిపేట కోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో కండీషన్ బెయిలు రావడంతో వంగవీటి రంగా కుటుంబ సభ్యులు మరియు అనుచరులు పురుషోత్తమ పట్నంలో కొన్ని నెలల పాటు ఉండటం జరిగింది.

(18)
చిలకలూరిపేట మండలం

చిలకలూరిపేట మండలం లోని గ్రామాలు : వేలూరు, కుక్కపల్లివారిపాలెం, గొట్టిపాడు, రాజాపేట, మురికిపూడి, పసుమర్రు, తాతపూడి, గంగన్న పాలెం, గోపాలంవారిపాలెం, బొప్పూడి, మానుకొండవారి పాలెం, కావూరు, పోతవరం, ఎడవల్లి, పంగులూరివారిపాలెం, తిమ్మరాజపాలెం, నాగభైరువారిపాలెం, మిట్టపాలెం, గోరంట్లవారి పాలెం, ఈవూరువారిపాలెం, గుదేవారిపాలెం, రామచంద్రపురం, ఈటి, కట్టుబడివారి పాలెం, మద్దిరాల, లింగంగుంట్ల, కొమటినేనివారిపాలెం, కమ్మవారిపాలెం.

1. **మురికిపూడి :** ఇది చిలకలూరిపేట సమీపంలో ఉంటుంది. దీని అసలు పేరు మేరకపూడి. ఇది అక్కడ భూమి ఆకరాన్ని తెలియపరుస్తుంది. గ్రహిణపుమోరిక తెలుసు కదా, అలా అక్కడ గలవారు భూమిని కోసి వేయడం వలన మొరిక ఏర్పడింది. దాని ప్రక్కన గల పూడి మొరికపూడి. ప్రస్తుత గ్రామం వాగు దగ్గరనుండి దూరంగా జరిగింది.

   మురికిపూడి గ్రామం చిలకలూరిపేట పట్టణానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. 1936 వ సంవత్సరంలో గ్రామ పంచాయితీగా ఏర్పడింది.

2. **రాజాపేట :** రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయిడు 18 వ శతాబ్దంలో ఓగేరు నది ఒడ్డున రాజాపేట గ్రామాన్ని నిర్మించారు. రాజాపేట చిలకలూరిపేట మండంలో భాగంగా ఉంటుంది.

3. **బొప్పూడి:** బొప్పూడి కొండ మీద కల్యాణ వేకటేశ్వర స్వామి, కొండ క్రింద జాతీయ రహదారి ప్రక్కన ప్రసన్నజనేయ స్వామి దేవాలయాలు ఉన్నాయి. దీపావళి మందుల హోల్ సేల్ వ్యాపారము ఉమ్మడి తెలుగు రాష్టాలలో చిలకలూరిపేట నుంచే క్రయ విక్రయాలు జరుగుతాయి.

4. **పోతవరం :** కోటప్పకొండ తిరునాళ్లకు నిర్మించే విద్యుత్ ప్రభలకు సంబంధించిన భారీ సెట్టింగులు అన్నీ పోతవరంలోనే తయారు చేయబడతాయి. చిలకలూరిపేట ఆటో నగర్, చిలకలూరిపేట త్రాగు నీటి రెండు రిజర్వాయర్లు పోతవరం గ్రామంలోనే ఉన్నవి.

(19)
నాదెండ్ల మండలం

నాదెండ్ల మండలంలోని గ్రామాలు : ఈర్లపాడు, కనపర్రు, గణపవరం, గిరిజవోలు, చందవరం, చిరుమామిళ్ళ, తూబాడు, నాదెండ్ల, సంకురాత్రిపాడు, సాతులూరు, అప్పాపురం, అమీన్ సాహబ్ పాలెం, ఎండుగుంపాలెం, జంగాలపల్లె

1. **నాదెండ్ల :** నాదెండ్ల గ్రామం చిలకలూరిపేట పట్టణానికి 8 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. కృష్ణదేవరాయులు గారి దగ్గర ఉన్న తిమ్మనకు మేనల్లుడు అయిన ఆంధ్రుడు నాదెండ్ల గోపమంత్రి. గోపమంత్రి ఇంటి పేరు నాదెండ్ల పేరుతో నాదెండ్ల గ్రామం ఏర్పడింది అని 1938 వ సంవత్సరంలో రాసిన 'శ్రీనాథ బట్ట కృతి, పల్నాటి వీర చరిత్ర' పుస్తకంలో వ్రాసి వుంది.

2. **గణపవరం :** పారిశ్రామికంగా రాశ్రంలోనే అతి పెద్ద గ్రామం గణపవరం. విడదల రజిని గారు శాసనసభ్యురాలిగా ఉన్న సమయంలో గణపవరం గ్రామాన్ని చిలకలూరిపేట మునిసిపాల్టీలో విలీనం చేయించారు. గణపవరం గ్రామం కొన్ని వేల మంది కార్మికులకు జీవనోపాధి కల్పింస్తుంది.

3. **సాతులూరు :** నాదస్వర పితామహుడైన షేక్ నబీసాహెబ్ సాతులూరు గ్రామంలో జన్మించారు.

4. **తూబాడు** : ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, ఏఐసీసీ అధ్యక్షులుగా వ్యవహరించిన కాసు బ్రహ్మానందరెడ్డి గారు తూబాడు గ్రామంలో జన్మించారు.

(20)
ఎడ్లపాడు మండలం

ఎడ్లపాడు మండలంలోని గ్రామాలు : ఉన్నవ, ఎడ్లపాడు, కొండవీడు, కారుచోల, జాలాది, తిమ్మాపురం, తుర్లపాడు, మైదవోలు, మర్రిపాలెం, వంకాయలపాడు, సండేపూడి, సొలస, కొత్తపాలెం, కోట, గణేశునివారిపాలెం, జగ్గాపురం, లిగరావుపాలెం, బోయపాలెం

1. **ఎడ్లపాడు :** యడ్లపాడులో ప్రభుత్వ సంస్థ అయిన చిలకలూరిపేట పత్తి ఉత్పత్తిదారుల సహకార సంఘ నూలు మిల్లు' ప్రసిద్ధి గాంచింది. పత్తి వ్యాపారస్తుడు శాసన సభ్యుడిగా ఎన్నిక కావడంతో ఆయన కన్ను నూలు మిల్లు మీద పడింది. అతని అపరిమిత తెలివి తేటలతో నూలు మిల్లును దివాళా తీయించి, బినామీల ద్వారా ఆ భారీ సంస్థను చేజిక్కించుకున్నాడు. ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ లో జరిగిన చర్చల ప్రకారం Day 24(23/03/2002), ఆ నాటి శాసన సభ్యుడు రూ.50 కోట్ల విలువైన నూలు మిల్లు ఆస్తిని రూ 7.5 కోట్ల రూపాయకు అమ్మేశారు.

2. **కొండవీడు :** ఎడ్లపాడు మండల పరిధిలో ఉన్నది.

3. **బోయపాలెం :** బోయపాలెం గ్రామ పరిధిలో ప్రకృతి సిద్ధంగా ఖనిజ సంపద ఈ గ్రామం దశను మార్చింది. 1975 వ సంవత్సరంలో అపారమైన కొండలకు అనుబంధంగా ఈ ప్రాంతంలో స్టోన్ క్రషర్లు ఏర్పడ్డాయి. ఒకటిన్నర కిలోమీటర్ల పొడవున జాతీయ రహదారి బోయపాలెం గ్రామ పరిధిలో ఉంటది.

భూగర్భ జలాలు పుష్కలంగా ఉండడంతో పత్తి స్పిన్నింగ్ మిల్లుల పరిశ్రమలు బోయపాలెం ప్రాంతంలో విస్తరించాయి.